నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఈ నెల 23న సిద్ధిపేటలో సీఎం కేసీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. 50 టీఎంసీల సామర్థ్యం గల మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను సీఎం అదే రోజు ప్రారంభించనున్నట్టు తెలిపారు. సీఎం పర్యటించనున్న ప్రాంతాలను గురువారం మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, సీపీ ఎన్ శ్వేత తదితర ఉన్నతాధికారులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-కామేపల్లి

అర్హులైన నిరుపేదలందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దళితులతో కలిసి అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్తలింగాల ఎక్స్ రోడ్డు వద్ద ఖమ్మం-ఇల్లందు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. మండలంలో దళిత బంధు పథకానికి 16 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా.. వారంతా అధికార పార్టీ నాయకులేనని ఆరోపించారు. అంతేకాదు, వారంతా ఆర్థికంగా బలపడిన వ్యక్తులేనన్నారు. అందుకే వెంటనే ఈ జాబితాను రద్దు చేసి నిజమైన పేదవారిని అర్హులుగా ఎమ్మెల్యే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకిచ్చిన మాటను వెంటనే నెరవేర్చేందుకు కృషి చేయాలని, ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మొండి వైఖరిని విడనాడి అందరికీ దళిత బంధు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరిగే వరకు దళితులతో కలిసి పోరాడుతామని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్షం జిల్లా మండల నాయకులు,దళితులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీలో ఐపీఓ వద్దేవద్దు..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎల్ఐసీలో ఐపీఓ వద్దేవద్దని, దాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌మిశ్రా స్పష్టం చేశారు. తమను ఈస్థాయిలో నిలబెట్టిన ఎల్ఐసీ సంస్థను కాపాడుకుంటామని ప్రతిమబూనారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో ఎల్ఐసీ ఉద్యోగులు కొవ్వొత్తుల ప్రదర్శనను చేపట్టారు. 'సేవ్ ఎల్ఐసీ..సేవ్ ఎల్ఐసీ'...'రక్షించుకుంటాం...రక్షించుకుంటాం..ఎల్ఐసీని రక్షించుకుంటాం'...'ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపేయాలి..ఆపేయాలి'...'వద్దువద్దు ఎల్ఐసీలో ఐపీఓ వద్దు'...అంటూ నినాదాలు చేశారు. ఎల్ఐసీ కార్యాలయం ఎదుట రోడ్డువెంబడి వందలాది ఉద్యోగులు నిలబడి వెలుగొందుతున్న కొవ్వొత్తులను ప్రదర్శించారు. ఎల్ఐసీ లోగో స్మరించేలా మహిళా ఉద్యోగులు కొవ్వొత్తులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌మిశ్రా మాట్లాడుతూ..సామాజిక సేవలో భాగంగా ఆవిర్భవించిన బీమా సంస్థ అయిన ఎల్ఐసీలో ఐపీఓ తెస్తే లాభాపేక్ష పెరిగే ప్రమాదం ఉందనీ, అది పాలసీదారుల ప్రయోజనాలకు నష్టదాయకమని చెప్పారు. ఐదు శాతం వాటా ఉపసంహరణ ఎల్ఐసీ బాగు కోసం కాదనీ, కేంద్రం ఖజానా నింపుకునేందుకేనని విమర్శించారు. ప్రారంభం నుంచి దేశ ఆర్థిక, జాతీయ అభివృద్ధిలో ఎల్ఐసీ సంస్థ కీలకపాత్ర పోషించిన తీరును వివరించారు. జాతీయ, పాలసీదారుల ప్రయోజనాలను కాపాడటంలో సంస్థ ముందువరుసలో ఉందన్నారు. మన దేశీయ పొదుపుపై విదేశీ పెట్టుబడుల నియంత్రణను ఏఐఐఈఏ మొదటి నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నదని చెప్పారు. ఐఆర్‌డీఏ చట్టం ఆమోదం పొంది ప్రయివేటు బహుళజాతి బీమా సంస్థలను దేశీయ బీమా మార్కెట్లోకి అనుమతి ఇచ్చినప్పటికీ అనేకపోరాటాల ద్వారా నేటికీ ఎల్ఐసీ వంద శాతం ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగుతున్నదని చెప్పారు. కొంతమేర వాటాల ఉపసంహరణ అంటే ఎల్ఐసీని ప్రయివేటీకరించడం కాదని ప్రచారం చేస్తున్న వారి వాదనలో పసలేదన్నారు. పాలకవర్గాలు బీఎస్ఎన్ఎల్, ఎమ్‌టీఎన్ఎల్ టెలికాం రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన తీరును వివరించారు. ఎల్ఐసీలో ఐపీఓను ప్రయివేటీకరణలో తొలి అడుగుగా భావించాలన్నారు. ఇది ప్రభుత్వ బీమా రంగానికే ప్రమాదకరమన్నారు. ఉద్యోగులూ అభద్రతా భావంలోకి వెళ్తున్నారని చెప్పారు. ఐపీఓ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్టాక్‌మార్కెట్‌లో లిస్టు చేసిన మొదటిరోజే ఒకరోజు సమ్మెలోకి వెళ్తామని ప్రకటించారు. మార్చి 28,29 తేదీల్లో జరిగే దేశవ్యాప్త రెండు రోజుల సమ్మెలోకే ఎల్ఐసీలో ఐపీఓ వద్దనే డిమాండ్‌తోనే వెళ్తామని చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో ఈవీ వాల్యూ లక్షా ఐదు వేల కోట్ల రూపాయలేనని కేంద్రం చెప్పిందనీ, క్రమం తప్పకుండా పోరాటాలతో నేడు దాన్ని ఐదు లక్షల 40 వేల కోట్లకు పెంచడం జరిగిందని చెప్పారు. ఎల్ఐసీ పరిరక్షణ కోసం ఏఐఐఈఏ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని నొక్కి చెప్పారు. అయితే, ఎల్ఐసీలో జరుగుతున్న పరిణామాల వల్ల భవిష్యత్‌లో ఎలాంటి నష్టం జరుగబోయే ప్రమాదం ఉందో చెబుతూ పాలసీదారులను చైతన్యపర్చి సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉద్యోగులపై ఉందన్నారు. ఏఐఐఈఏ అధ్యక్షులు రమేశ్, హైదరాబాద్ జోనల్ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, సౌత్‌సెంట్రల్ జోనల్ కార్యదర్శి రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులు సుజాత, హైదరాబాద్ జోనల్ సంయుక్త కార్యదర్శులు మద్దిలేటి, గిరిధర్, డివిజనల్ ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, ఉమెన్స్ కన్వీనర్ మైథిలీ, తదితరులు పాల్గొన్నారు.

మమ్ముల్ని నిలబెట్టిన సంస్థను కాపాడుకుంటాం

- ఐపీఓతో సామాజిక బాధ్యతకు తూట్లు..
- పాలసీదారుల ప్రయోజనాలు పక్కకుపోయే ప్రమాదం : ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌మిశ్రా
- ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల క్యాండిల్ ర్యాలీ

భారత్‌లో క్షీణించిన ప్రజాస్వామ్యం

సింగపూర్ ప్రధాని లీహ్సీన్ లూంగ్

- తొలి ప్రధాని నెహ్రూపై పొగడ్తలు
- సింగపూర్ ప్రధాని ప్రసంగంపై భారత్ నిరసన

న్యూఢిల్లీ : భారత ప్రజాస్వామ్యం క్షీణించిందని సింగపూర్ ప్రధాని లీ హ్సీన్ లూంగ్ ఆదేశ పార్లమెంటులో వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను కూడా సింగపూర్ ప్రధాని ప్రశంసించారు. మోడీ పాలనలో నయా ఇండియా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రస్తావిస్తూ..ఇటీవల ఆ దేశ పార్లమెంటులో సింగపూర్ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఇపుడు దీనిపై భారత్ నిరసన తెలిపింది. ఈ ప్రసంగానికి సంబంధించి భారత దేశంలోని సింగపూర్ రాయబారి సైమన్ వాంగ్‌ను బుధవారం ఎంఈఏకి పిలిచినట్టు సమాచారం. " సింగపూర్ ప్రధాని చేసిన వ్యాఖ్యలు అనవసరం. మేం ఈ విషయాన్ని సింగపూర్ వైపు తీసుకుంటున్నాం" అని ఎంఈఏ వర్గాలు తెలిపాయి. ప్రధానంగా నేరారోపణలు ఉన్న చట్టసభ సభ్యులతో నిండిన భారత పార్లమె ంటు ఒకటి.. అని పీఎం లీ వర్ణించడంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసిందని దౌత్య వర్గాలు తెలిపాయి. సింగపూర్ ప్రధాని ప్రజాస్వామ్య క్షీణత విషయంలో భారత్‌ను తీసుకురావడాన్ని భారత దౌత్యవేత్తలు నిరసించారని వివరించాయి. ఎలక్టోరల్ వాచ్‌డాగ్ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ ప్రకారం 2019లో ఎన్నికైన 17వ లోక్‌సభలో 2004 నుంచి అత్యధిక సంఖ్యలో సభ్యులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలలో దాదాపు 43 శాతం మందిపై నేరారోపణలు, 29 శాతం మంది తీవ్రమైన నేరారోపణలను ఎదుర్కొంటున్నారు. ఐదు రాష్ట్రాల్లో ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో గోవా విముక్తి నుంచి చైనాతో సంబంధాలు, భారత దేశ విభజన వరకు అనేక అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీతో సహా అధికార పార్టీ నాయకులు నెహ్రూపై తమ సంప్రదాయ విమర్శలను పలు సార్లు లేవనెత్తుతున్న విషయం తెలిసిందే. ఇదే సందర్భంలో సింగపూర్ ప్రధాని.. నెహ్రూను పొగడటం, ఆయన ఆలోచన మార్గంలో దేశం నడవటం లేదని మాట్లాడటం గమనార్హం. అయితే ఈ మాటల వెనుక ఎవరు ఉన్నారు.? అనే కోణంలో జాతీయ భద్రతా సలహాదారునితో మోడీ ప్రభుత్వం ఆరా తీస్తోంది. సింగపూర్ ప్రధాని వ్యాఖ్యల వెనుక అర్బన్ నక్సల్స్, డ్రెస్టిట్యూషన్స్ పాత్ర ఉండొచ్చని భారత్ ప్రాథమిక అంచనాకొచ్చింది. మరోవైపు ఎన్‌ఫోర్స్ డైరెక్టర్ (ఈడీ) కూడా మరో దర్యాప్తు చేసేలా కేంద్రం బాధ్యతలు అప్పగించింది.

ఎమ్మెల్సీగా శంభీపూర్ రాజు ప్రమాణం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైనా టీఆర్ఎస్ నేత, శంభీపూర్ రాజు గురువారం శాసనమండలిలో ప్రమాణం చేశారు. శాసనమండలి ప్రొటెం చైర్మెన్ జాఫ్రీ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పీకర్ చాంబర్‌లో సీఎం జన్మదిన వేడుకలు

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తన చాంబర్‌లో కేక్ కట్ చేశారు. కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రొటెం చైర్మెన్ జాఫ్రీ, మంత్రి కేటీఆర్, మహమూద్ అలీ హాజరయ్యారు.

సీఎం జన్మదిన వేడుకలు చేసుకుంటే తప్పేముంది? : ఎమ్మెల్యే జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను చేసుకోవడంలో తప్పేముందని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. పుట్టిన రోజు వేడుకలకు, నిరుద్యోగానికేం సంబంధముందని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆసెంబ్లీ మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉద్యోగాలిస్తామంటూ సీఎం కేసీఆర్ మాట తప్పిన మాట వాస్తవమేనన్నారు. నిరుద్యోగ యువతను కేసీఆర్ మోసం చేశారన్నదీ కూడా నిజమేనని చెప్పారు. అయితే జన్మదిన వేడుకలు చేసుకోకూడదనేది సరైందికాదని అభిప్రాయపడ్డారు.

తప్పిన అంచనాలు...2.18 లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో పద్దును ప్రవేశపెడితే... ఆ యేడాది కేవలం రూ.62,786 కోట్లే ఖజానాకు చేరాయి. అంటే ఆ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.39,386 కోట్ల మేర అంచనాలను చేరుకోలేకపోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ బడ్జెట్ అంచనాలకు, వాస్తవాలకు అతి పెద్ద అంతరం ఇదే కావటం గమనార్హం. దాంతో పోలిస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.13,984 కోట్ల మేర అంచనాలు తప్పాయి. ఇప్పటి వరకూ తప్పిన అంచనాల్లో ఇదే తక్కువ. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాలను గుర్తెరగాలని ఆర్థిక నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. తద్వారా వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని వారు కోరుతున్నారు.

రాష్ట్ర ఆవిర్భావం నుంచి మన బడ్జెట్ల తీరిది... (రూ.కోట్లలో)

సంవత్సరం	అంచనాలు	వాస్తవాలు	తేడా
2014-15	1,02,172	62,786	39,386
2015-16	1,27,583	93,417	34,166
2016-17	1,72,269	1,40,606	31,663
2017-18	1,79,551	1,49,127	30,444
2018-19	1,74,454	1,40,200	34,254
2019-20	1,46,492	1,32,509	13,984
2020-21	1,82,914	1,66,728	16,186
2021-22	2,30,825	------	------
మొత్తం	10,85,435	6,83,619	2,18,917

ఆశా వర్కర్లపై ఎస్మా

హర్యానా ప్రభుత్వ నియంతృత్వ చర్యలు

న్యూఢిల్లీ : వేతనాల పెంపుతో సహా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై హర్యానా ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించింది. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి అహర్నిశలు సేవలందించిన తమకు వేతనాలపరంగా న్యాయం జరగాలని వారు కోరుతున్నారు. డిమాండ్లను పరిష్కరించాలని, గత నెల్లో కుదిరిన వేతన ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ గురువారం ఒక రోజు సమ్మెకు సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపిచ్చింది. రాష్ట్ర ఆరోగ్య మంత్రి అనీల్ విజ్ నియోజకవర్గమైన అంబాలాలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సమ్మెను నిషేధిస్తూ హర్యానా ప్రభుత్వం వారిపై ఎస్మాను ప్రయోగించింది. మూకుమ్మడిగా అరెస్టులు చేసింది. పలువురు నేతలను గృహ నిర్భంధాలకు గురి చేసింది.

సీఐటీయూ ఖండన

చట్టబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై హర్యానా ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడడాన్ని సీఐటీయూ ఖండించింది. అరెస్టు చేసిన సీఐటీయు హర్యానా రాష్ట్ర అధ్యక్షురాలు సురేఖతో పాటు నేతలందరినీ విడుదల చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక ప్రకటనలో కోరారు. న్యాయబద్ధమైన వేతనాల కోసం గతేడాది డిసెంబరు 8 నుంచీ కొనసాగుతున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెపై ప్రభుత్వ నిరంకుశ వైఖరిని, అణచివేత చర్యలను ఆయన ఖండించారు.

రెండు రోజుల ముందునుండే వేధింపులు

ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బదులుగా, హర్యానా ప్రభుత్వం 15వ తేదీ సాయంత్రం నుంచి ఎస్మాను ప్రయోగించింది. కర్షకులు, కార్మికులపై ప్రజాస్వామ్యవ్యతిరేక చర్యలకు పాల్పడే బీజేపీ ప్రభుత్వం పలు జిల్లాల్లో 16వ తేదీ సాయంత్రం నుంచి సీఐటీయూ, ఆశా వర్కర్లను, యూనియన్ నేతలను గృహ నిర్భంధం చేసింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షురాలు, ఆశా వర్కర్స్ యూనియన్ హర్యానా శాఖ అధ్యక్షురాలు సురేఖ, ప్రధాన కార్యదర్శి సునీత, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సవిత, ఇతర నేతలను కురుక్షేత్రలో గురువారం ఉదయం అరెస్టు చేశారు. వీరందరూ ర్యాలీ జరిగే అంబాలాకు వెళుతుండగా అరెస్టుకు పాల్పడ్డారు. వారి వాహనాలను అపేసిన పోలీసులు వారి పట్ల అమానుషంగా ప్రవర్తించారని తపన్‌సేన్ పేర్కొన్నారు. భివానీతో సహా పలు జిల్లాల్లో పలువురు సిఐటియు, ఎస్‌కెఎస్, ఆశా యూనియన్ నేతలను అరెస్టు చేశారు.

వాహనాలు నిలిపేసి, కొట్టి....

వాహనాలు నిలిపేశారు, వాహనాల డ్రైవర్లను కూడా వదిలిపెట్టలేదు. దారుణంగా కొట్టారు. ఆశా వర్కర్లను వేధింపులకు గురి చేశారు. తాము ప్రయాణిస్తున్న వాహనాలను ఎక్కడ ఆపితే అక్కడే వర్కర్లు రోడ్లపై బైఠాయించి, నిరసనలు తెలిపారు. అన్ని దాడులను, అరెస్టులను, నిర్భంధాలను, బెదిరింపులను ఎదుర్కొని, తట్టుకుని ఆశా వర్కర్లు ప్రతీ జిల్లాలో పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. బిజెపి రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వం ధోరణిని తీవ్రంగా ఖండించారు. వర్కర్లను పెద్ద సంఖ్యలో తొలగించడం, తప్పుడు కేసులు బనాయించడం వంటి చర్యలకు పాల్పడుతున్నా తలొగ్గక అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె కొనసాగిస్తున్నారు.

ఎస్మాను ఉపసంహరించాలి

ఇటువంటి అప్రజాస్వామిక చర్యను, ఎత్తుగడలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని తపన్‌సేన్ పేర్కొన్నారు. తక్షణమే బేషరతుగా నిరంకుశ ఎస్మాను ఉపసంహరించాలని హర్యానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్‌వాడీ యూనియన్లతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ అణచివేత చర్యలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాల్సిందిగా సిఐటియు హర్యానా రాష్ట్ర కమిటీ పిలుపిచ్చింది. పోరాడుతున్న వర్కర్లకు సంఘీభావం తెలుపుతూ బీజేపీ ప్రభుత్వ దాష్టికాన్ని నిరసించాల్సిందిగా యావత్ కార్మిక లోకాన్ని సీఐటీయూ కోరింది.

కోర్టుల్లో కేసులు ఉపసంహరించుకోండి..

వతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థల మధ్య అపరిష్కృతంగా ఉన్న వివాదాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ స్పష్టంచేసింది. వివాదాలకు సంబంధించి కోర్టు కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపసంహరించుకుంటేనే అది సాధ్యమవుతుందని రాష్ట్ర అధికారులు తెలిపారు. తెలంగాణ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్‌కు బకాయిలు చెల్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీ నేరుగా తెలంగాణ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యేలా ఎపి అండర్‌టేకింగ్ ఇవ్వనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సంస్థల నిధుల వివాదం, ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధుల పంపిణీ, పన్నులు, బ్యాంకు డిపాజిట్లు, సివిల్ సప్లయిస్ తదితర అంశాలపై కంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి ఆశీష్ కుమార్ గురువారం ఢిల్లీ నుంచి ఎపి, తెలంగాణ రాష్ట్రాల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ నుంచి ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ట్రాన్స్‌కో సిఎండి డి. ప్రభాకర్ రావు, వాణిజ్య పన్నుల కమిషనర్ నీతు ప్రసాద్, సివిల్ సప్లైస్ ఎండి అనిల్ కుమార్ హాజరయ్యారు.రాష్ట్ర విభజన తర్వాత అకస్మాత్తుగా తెలంగాణకు ఎపి జెన్‌కో విద్యుత్ సరఫరా నిలిపివేసిందని, ఆసమయంలో అధిక ధర చెల్లించి విద్యుత్ కొనుగోలు చేయాల్సి రావడం రాష్ట్రానికి భారంగా మారిందని తెలంగాణ తెలిపింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో రుణ మాఫీ, ధర్మల్ విద్యుత్ కొనుగోలు ఖర్చులు పరిగణనలోకి తీసుకుంటే టిఎస్ జెన్‌కోకు ఎపిజెన్‌కో రూ.12,532 కోట్లు చెల్లించాల్సి ఉందని రామకృష్ణారావు చెప్పారు. బకాయిలు చెల్లించకుండా ఎపి ప్రభుత్వం హైకోర్టులో కేసు దాఖలు చేసిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. కోర్టులో ఉన్న కేసులు విత్‌డ్రా చేసుకుంటే చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ స్పష్టంచేసింది. టిఎస్ జెన్‌కోకు రూ.3,442 కోట్లు చెల్లించేందుకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎఫ్‌సి) విభజన ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా కేంద్రానికి పంపిందని తెలంగాణ పేర్కొంది. తమకు ప్రాతినిధ్యం ఉండేలా ఎపిఎస్ఎఫ్‌సి బోర్డు పునర్ నియమించాలని కేంద్రాన్ని కోరింది.

kotak కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 27బికెసి, సి27, జి-బ్లాక్, బంద్రాకుర్లా కాంప్లెక్స్, బంద్రా(E), ముంబయి-400051.
బ్రాంచ్ ఆఫీస్: 3వ అంతస్తు, జెవెల్ పావని టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగుడ, హైదరాబాద్-82.

చరా/ స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

స్థిరాస్తి ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)& 8(6) నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చరా/ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సమాజంలో సాధారణ ప్రజాసోదరిని మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** కంపెనీ చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన మరియు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 క్రింద బ్యాంకింగ్ కంపెనీగా వ్యాపారం చేస్తున్న కంపెనీ మరియు దాని రిజిస్టర్డ్ కార్యాలయం 27BKC, సి-27, జి-బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబై-400051 (ఇకపై "కోటక్"గా సూచించబడింది) కు తాకట్టు పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన చరాస్తిరాస్తిని, **30-11-2021**న సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేయబడిన, వాటిని 1) **మెసర్స్ శ్రీ ఏంకా గార్మెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రై. లిమిటెడ్ (డైరెక్టర్)**, ఇ.నెం.8-2-134, బంద్రా గల్లి ఓల్డ్ పీటీఓ బార్, వరంగల్-506007 మరియు 2) **శ్రీ.ఏంకా రాధ కృష్ణ (హామీదారు & తాకట్టుదారు)**, ఇ.నెం.8-2-134, బంద్రా గల్లి ఓల్డ్ పీటీఓ బార్, వరంగల్-506007 మరియు 3) **శ్రీ. ఏంకా రాధికా దీదారు & తాకట్టుదారు)**, ఇ.నెం. 8-2-134, బంద్రా గల్లి ఓల్డ్ పీటీఓ బార్, వరంగల్-506007 మరియు 4) **శ్రీ.ఏంకా రమ్య (హామీదారు & తాకట్టుదారు)**, ఇ.నెం.8-2-134, బంద్రా గల్లి ఓల్డ్ పీటీఓ బార్, వరంగల్-506007 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిలు **రూలు (1) ఆనగా ఓవీ భాకా నెం.9811358980 & ల్ నెం.0572బిఎల్ 01000001116**కు సంబంధించి **16.02.2022** నాటికి **రూ.3,33,27,915/-** (రూపాయలు మూడు కోట్ల ముప్పైమూడు లక్షల ఇరవైఏడు వేల నూటపదహారు పదహేను మాత్రమే) **మరియు రూలు (2) ఆనగా 572బిఎల్01000000003**కు సంబంధించి **16.02.2022** నాటికి **రూ.57,95,066/-** (రూపాయలు డైవేడు లక్షల తొంభైఆరు వేల ఆరవైఆరు మాత్రమే) మరియు 17 ఫిబ్రవరి, 2022 నుండి దానిపై తదుపరి వడ్డీలు, ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాల రికవరీ కొరకు స్థిర ఏకా ఆస్తులు" **మరియు "ఆది అక్షర అలాగే" మరియు "బో కోర్ట్"** ప్రాతిపదికన **07 మార్చ్, 2022**న ఇ-వేలం రూపంలో విక్రయించబడుతుంది.

ఏ సంఖ్యలు	ఆస్తుల వివరణ
నెం.1	మహేంద్ర పీచు, వరంగల్ జిల్లా వర్ధగల 74-60 చ.గ.ల విస్తీర్ణంతో సంబంధిత డోర్ నెం.8-1-113 కలిగిన ఖాళీ స్థలంతో ఇల్లు మరియు పై పేర్కొన్న **ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు:** కె.శ్రీకాంత్ ఇల్లు, **పడమర:** కె.భోగోపు లింగం ఇల్లు, **ఉత్తరం:** మున్సిపల్ లేన్ 8'-0", **ద